RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే
దిన పత్రిక

మాటల్లో అబద్దం ఉన్న
ఫర్వాలేదు
కానీ చూపించే ప్రేమలో
మాత్రం
అబద్ధం ఉండకూడదు

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 255
ఆదివారం, ఆగస్టు 30, 2026 , పేజీలు - 4 వెల : 2/-

## రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మెదక్ కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు





**మెదక్,ఆగస్టు,29,మెదక్ టుడే న్యూస్:** 5 కిలోమీటర్ల రన్నింగ్ లో పాల్గొని విజయవంతంగా పూర్తి చేసిన క్రీడాకారులు , క్రీడాభిమానులలో స్ఫూర్తిని ఉత్సాహాన్ని నింపిన మెదక్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్ జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా శనివారం మెదక్ జిల్లా కేంద్రంలోని వెల్కమ్ బోర్డు చౌరస్తా నుండి ధ్యాన్చంద్ చౌరస్తా వరకు పురుషులకు ఐదు కిలోమీటర్ల రన్నింగ్, అలాగే మెదక్ కొత్త బస్టాండ్ నుండి ధ్యాన్చంద్ చౌరస్తా వరకు బాలికలకు రెండు కిలోమీటర్ల రన్నింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ జెండాతో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా దేశ వ్యాప్తంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహిస్తారని పేర్కొన్నారు. మన మెదక్ జిల్లాలో జాతీయ క్రీడ దినోత్సవాన్ని ఇంత ఘనంగా నిర్వహించుకోవడం శుభపరిణామం అని పేర్కొన్నారు. జిల్లాలో క్రీడల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. క్రీడాకారుల విద్యార్థులు జాతీయస్థాయి, రాష్ట్రస్థాయిలు రాణిస్తున్నారని పేర్కొన్నారు.క్రీడలలో రాణించిన వారికి ఉద్యోగ అవకాశాలు కూడ లభిస్తాయి అన్నారు.అనంతరం ధ్యాన్చంద్ చౌరస్తా వద్ద ఇన్చార్జి అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్, మెదక్ స్పోర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షులు జుబేర్ అహ్మద్ , స్పోర్ట్స్ ఫౌండేషన్ చైర్మన్ శివ,డీఎస్పీ ప్రసన్నకుమార్, పట్టణ సీఐ మహేష్, పాల్గొని ధ్యాన్చంద్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులర్పించారు అనంతరం క్రీడాకారులు క్రీడాభిమాను ఉద్దేశించి వక్తలు తమ సందేశాలను వినిపించారు.విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం, సమష్టి తత్వం పెంపొందించడమే లక్ష్యంగా పురుషులకు ఐదు కిలోమీటర్ల, బాలికలకు రెండు కిలోమీటర్ల రన్నింగ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదగా మెడల్స్ అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు,మెదక్ జిల్లా పాఠశాల క్రీడా సమైక్య కార్యదర్శి నాగరాజు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు ఆనందం,ఫుట్బాల్ కోచ్ వినయ్, వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## టీఎంయూఎస్ నకిరేకల్ నియోజకవర్గం అధ్యక్షులుగా ఉయ్యాల ప్రశాంత్ గౌడ్

**చిట్యాల ఆగస్టు 29**



తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం (టి ఎం యు ఎస్) నకిరేకల్ నియోజకవర్గం అధ్యక్షులుగా చిట్యాల మండలం ఎలికట్టే గ్రామానికి చెందిన ఉయ్యాల ప్రశాంత్ గౌడ్ ని నియమించినట్లు సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ ప్రకటించారు.ఈ సందర్భంగా కూనూరు సంజయ్ దాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన మలిదశ ఉద్యమంలో విద్యార్థులు, యువత పోషించిన పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. ముఖ్యంగా తెలంగాణ విద్యార్థి, యువజన ఉద్యమంలో ఉయ్యాల ప్రశాంత్ గౌడ్ చురుకైన పాత్ర పోషించారని, ఉద్యమ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఉద్యమకారుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం టీఎంయూఎస్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఉద్యమకారులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన గౌరవం, గుర్తింపు, సంక్షేమ పథకాలు అందేలా సంఘం తరపున నిరంతరం పోరాటం చేస్తామని చెప్పారు.నకిరేకల్ నియోజకవర్గంలో ఉద్యమకారులను సంఘటితం చేసి, వారి సమస్యలను గుర్తించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించేలా ఉయ్యాల ప్రశాంత్ గౌడ్ పనిచేయాలని కూనూరు సంజయ్ దాస్ గౌడ్ ఆకాంక్షించారు.

## కొమ్ము ఊశయ్య ఇంట్లో రాఖీ పౌర్ణమి సందడి

**- ప్రేమానురాగాలు.. ఆత్మీయ అనుబంధాలు.. భావోద్వేగాల నడుమ కన్నుల పండుగగా రక్షాబంధన్ వేడుకలు**





**(స్పెషల్ కరెస్పాండంట్)కేసముద్రం,ఆగస్టు,29, మెదక్ టుడే న్యూస్:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం పట్టణ కేంద్రంలోని చైతన్యనగర్ కాలనీలో గల కీ.శే. కొమ్ము ఊశయ్య గృహంలో రాఖీ పౌర్ణమి వేడుకలు అత్యంత ఆహ్లాదకరంగా, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. కుటుంబ సభ్యులు, బంధువులు ఒకచోట చేరి ప్రేమ, ఆప్యాయతలు, అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు.

**అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీలు**

ఈ సందర్భంగా జలగం సుశీల, వనగండ్ల జయమ్మ ఇద్దరు సోదరీమణులు తమ సోదరులైన కొమ్ము ప్రసాద్, కొమ్ము సంజీవ, డాక్టర్ కొమ్ము వెంకన్న బాబులకు రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించారు. పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ సోదర--సోదరీమణుల మధ్య ఉన్న ప్రేమానురాగాలను చాటుకున్నారు.అదేవిధంగా జలగం శోభ, పందుల స్వప్న, మిట్టగడుపుల శిరీష, బండ శైలజ తమ సోదరులైన కొమ్ము శ్రావణ్, కొమ్ము చైతన్య, కొమ్ము అభిలాష్, కొమ్ము సుమంత్, కొమ్ము ఉదయ్ కిరణ్ లకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

**చిన్నారుల రాఖీలతో ఇంటిల్లిపాదీ సందడి**

పందుల ధ్రువ శ్రీ, మిట్టగడుపుల చార్విశ్రీ తన సోదరులైన ఉదయ్ సాహితీ ప్రభాత్, ఉజ్వల్, సుశీల్ ప్రణీత్, ధ్రువకుమార్, ఈషన్ సంగీత్, నిషాన్ సంగీత్ తదితరులకు రాఖీలు కట్టి చిన్నారుల ఆనందాన్ని పంచుకున్నారు.అలాగే కొమ్ము మహీర,కొమ్ము జాశ్రిత, కొమ్ము ఐరా మహర్షి లు తమ సోదరులైన కొమ్ము గుణాన్ష్, కొమ్ము అతర్వ్, కొమ్ము షణ్ముఖ్ ధ్రువ్, కొమ్ము ఆరవ్ లకు రక్షాబంధన్ కట్టి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

**కుటుంబ సభ్యుల సమక్షంలో ఆత్మీయ వాతావరణం**

ఈ రాఖీ పౌర్ణమి వేడుకల్లో కొమ్ము పెద్ద కనకమ్మ, కొమ్ము చిన్న కనకమ్మ, కొమ్ము విజయలక్ష్మి, కొమ్ము సారిక, కొమ్ము ఉమ, జలగం వీరస్వామి, మిట్టగడుపుల భరత్, పందుల సతీష్, బండ వెంకన్న,కొమ్ము స్వాతి, కొమ్ము అమూల్య, కొమ్ము శృతి, కొమ్ము రజిత,కొమ్ము ఉమా సుమంత్, తదితరులు పాల్గొని వేడుకలను మరింత సందడిగా మార్చారు.రక్షాబంధన్‌పై వై. సత్యనారాయణ రెడ్డి సందేశంకార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా పంచాయతీరాజ్ శాఖ విశ్రాంత ఉద్యోగి వై. సత్యనారాయణ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు కాంపాటి వీరయ్య తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వై. సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రక్షాబంధన్ అనేది కేవలం రాఖీ కట్టే పండుగ మాత్రమే కాదని, అన్నాచెల్లెళ్ల మధ్య జీవితాంతం నిలిచే ప్రేమ, నమ్మకం, బాధ్యత, రక్షణకు ప్రతీక అని అన్నారు. కుటుంబ సభ్యులంతా ఒకచోట చేరి ఇలాంటి పండుగలను జరుపుకోవడం ద్వారా బంధాలు మరింత బలపడతాయని పేర్కొన్నారు.మనసులు కలిస్తే బంధుత్వానికి హద్దులు ఉండవు. కుటుంబంలో ప్రేమ, పరస్పర గౌరవం, ఆప్యాయతలు ఉంటే అదే సమాజంలో ఐక్యతకు పునాది అవుతుంది. రాఖీ పౌర్ణమి ప్రతి ఒక్కరిలో సోదరభావాన్ని పెంపొందించి, సమాజంలో ప్రేమానురాగాలను విస్తరించాలి" అని ఆయన ఆకాంక్షించారు.

**మతసామరస్యానికి ప్రతీకగా సోనీ నజీర్ రాఖీ**

ఈ రక్షాబంధన్ వేడుకలకు మరో ప్రత్యేకతగా వెలిశాల నుంచి వచ్చిన సోనీ నజీర్ తన సోదరుడిగా భావించే డాక్టర్ కొమ్ము వెంకన్న బాబుకు రాఖీ కట్టి, మిఠాయి తినిపించారు.మతాలు వేరు అయినప్పటికీ మనసుల్లో ప్రేమ, సోదరభావం ఉంటే మనుషుల మధ్య ఎలాంటి గోడలు ఉండవని చాటి చెప్పిన ఈ ఘట్టం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.రాఖీ అనేది కేవలం ఒక దారం కాదు.. ప్రేమకు ప్రతీక.
మతం కాదు.. మానవత్వమే గొప్పదని చెప్పే బంధం.
కులం కాదు.. సోదరభావమే సమాజాన్ని కలిపే శక్తి.
సోనీ నజీర్, డాక్టర్ కొమ్ము వెంకన్న బాబుకు రాఖీ కట్టిన ఈ ఆత్మీయ సందర్భం కులమతాలకు అతీతంగా మానవ సంబంధాలను గౌరవించాలి, పరస్పర ప్రేమ--సోదరభావాలతో ముందుకు సాగాలి గొప్ప సామాజిక సందేశాన్ని అందించింది.

**ప్రేమే బంధం.. మానవత్వమే మార్గం**

కుటుంబ సభ్యులందరూ కలిసి ఆనందంగా జరుపుకున్న ఈ రాఖీ పౌర్ణమి వేడుకలు ప్రేమ, ఆప్యాయతలు, అనుబంధాలు, మానవత్వం, మతసామరస్యానికి ప్రతీకగా నిలిచాయి. భావోద్వేగాల నడుమ సాగిన ఈ వేడుకలు కుటుంబ సభ్యులందరికీ మధుర జ్ఞాపకంగా మిగిలాయి.రాఖీ బంధం ప్రతి ఇంటా ప్రేవను నింపాలి..ప్రతి హృదయంలో సోదరభావాన్ని పెంచాలి..ప్రతి మనిషిలో మానవత్వాన్ని మేల్కొలపాలి..కులమతాలకు అతీతంగా సమాజమంతా ఐక్యంగా ముందుకు సాగాలి" అనే సందేశాన్ని ఈ రాఖీ పౌర్ణమి వేడుకలు చాటిచెప్పాయి.


## నూతన ఎస్సై ని సన్మానించిన : ఇంజ మహేష్ మాదిగ




**రాజాపేట ఆగస్టు 29**

యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల బదిలీపై వచ్చిన నూతన ఎస్సై ఎండి తక్యుద్దీన్ గారిని.. ఎం ఈ ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు.. ఇంజ మహేష్ మాదిగ శాలువాతో ఘనంగా సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## "మంచి ఆలోచనలు -- మంచి సమాజానికి పునాది




**అలియాబాద్** మన జీవితంలో ప్రతి రోజు ప్రత్యేకమైనదే. అయితే కొన్ని రోజులు మన ఆలోచనలను, లక్ష్యాలను, బాధ్యతలను గుర్తు చేస్తాయి. 30 ఆగస్టు 2026 కూడా అలాంటి ఒక ప్రత్యేకమైన రోజు. ఈ రోజును కేవలం క్యాలెండర్‌లోని మరో తేదీగా కాకుండా, వ్యక్తిగత అభివృద్ధి మరియు సామాజిక సేవకు అంకితమైన రోజుగా భావించవచ్చు. ప్రస్తుత కాలంలో సాంకేతికత ఎంత వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, మనిషి విలువలు, మానవత్వం, పరస్పర సహకారం సమాజ అభివృద్ధికి ప్రధాన ఆధారాలు. యువత క్రీడలు, విద్య, ఉపాధి, సామాజిక సేవ వంటి రంగాల్లో ముందుకు సాగితే దేశ అభివృద్ధికి బాటలు పడతాయి.ప్రతి వ్యక్తి తన కుటుంబం, గ్రామం, సమాజం కోసం చిన్నచిన్న సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా పెద్ద మార్పుకు కారణం కావచ్చు. పర్యావరణ పరిరక్షణ, విద్య ప్రోత్సాహం, ఆరోగ్య అవగాహన, క్రీడల అభివృద్ధి వంటి అంశాల్లో భాగస్వామ్యం కావడం నేటి అవసరం.ఈ ప్రత్యేక రోజున మనం ఒక మంచి సంకల్పం తీసుకుందాం. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకుందాం. సమాజ హితం కోసం మన వంతు బాధ్యతను నిర్వర్తిద్దాం. యువతలో సానుకూల ఆలోచనలు పెంపొందించి, అభివృద్ధి దిశగా ముందుకు నడిపిద్దాం.
"ఒక మంచి ఆలోచన జీవితాన్ని మార్చగలదు... ఒక మంచి పని సమాజాన్ని మార్చగలదు."

## ప్రజా పంపిణీ బియ్యం అక్రమ రవాణాదారుడిపై పీడీ చట్టం

**రేషన్ బియ్యం అక్రమ రవాణాపై నగర కమిషనర్ సీరియస్**
**రేషన్ బియ్యం అక్రమ రవాణాలో వరుస కేసులు నమోదైనా మారని తీరు..**
**భవానీనగర్ పోలీసుల కఠిన చర్య**
**నగర పోలీస్ కమిషనర్ ఆదేశాలతో చంచల్‌గూడ జైలుకు తరలింపు**




**హైదరాబాద్,ఆగస్టు,29, మెదక్ టుడే న్యూస్:** పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న ప్రజా పంపిణీ బియ్యాన్ని అక్రమంగా సేకరించి, నిల్వ చేసి, బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ అక్రమ వ్యాపారానికి పాల్పడుతున్న వ్యక్తిపై హైదరాబాద్ నగర పోలీసులు పీడీ చట్టాన్ని ప్రయోగించారు. వరుసగా కేసులు నమోదవుతున్నా అక్రమ బియ్యం దందాను కొనసాగిస్తున్న మహమ్మద్ రఫీక్ (24)పై నగర పోలీస్ కమిషనర్ ఆదేశాలమేరకు భవానీనగర్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు.

**పేదల బియ్యమే అక్రమార్కుడికి ఆదాయ వనరు**

ప్రభుత్వం పేదలకు తక్కువ ధరకు అందించే ప్రజా పంపిణీ బియ్యాన్ని వివిధ మార్గాల్లో అక్రమంగా సేకరించి, పెద్ద మొత్తంలో నిల్వ చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తూ రఫీక్ లాభాలు ఆర్జిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రభుత్వం పేదల కోసం ఉద్దేశించిన బియ్యం పక్కదారి పట్టడం వల్ల ప్రజా పంపిణీ వ్యవస్థ లక్ష్యం దెబ్బతినడమే కాకుండా ప్రభుత్వానికి, పౌర సరఫరాల సంస్థకు ఆర్థిక నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నారు. ఇలా నగరంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న వారిపై నిఘ పెట్టామని అధికారులు తెలిపారు.

**కేసులు నమోదైనా.. అక్రమ దందాకు బ్రేక్ లేదు**

రఫీక్‌పై ఇప్పటికే భవానీనగర్, మీర్‌చౌక్, మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్లలో పలు కేసులు నమోదయ్యాయి.

- భవానీనగర్ పోలీస్ స్టేషన్‌లో నేర సంఖ్య 82/2026.
- మీర్‌చౌక్ పోలీస్ స్టేషన్‌లో నేర సంఖ్య 92/2026.
- మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నేర సంఖ్య 210/2025.

రేషన్ బియ్యం అక్రమ రవాణా లో వరుసగా కేసులు నమోదైనప్పటికీ ప్రజా పంపిణీ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడుతున్న నేపథ్యంలో అతడి కార్యకలాపాలను నియంత్రించేందుకు పీడీ చట్టం కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేసినట్లు పోలీసులు తెలిపారు.

**కమిషనర్ ఆదేశాలు.. పోలీసుల కఠిన చర్య**

హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పీడీ చట్టం కింద నిర్బంధానికి సంబంధించి ఆగస్టు 13న ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆ ఉత్తర్వుల మేరకు భవానీనగర్ పోలీసులు ఆగస్టు 29న మహమ్మద్ రఫీక్‌ను అదుపులోకి తీసుకుని పీడీ చట్టం కింద నిర్బంధించారు. అనంతరం తదుపరి చర్యల కోసం చంచల్‌గూడ కేంద్ర కారాగారానికి తరలించారు. అయితే రేషన్ బియ్యం అక్రమ రవాణాపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టినట్లు ఈ వ్యవహారంపై కమిషనర్ సైతం సీరియస్ గా ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

**పేదల బియ్యంతో వ్యాపారమా.?**

ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సబ్సిడీ బియ్యాన్ని అక్రమంగా సేకరించి సొమ్ము చేసుకునే వారిపై ఇక కఠిన చర్యలు తప్పవన్న సంకేతాన్ని ఈ ఘటన స్పష్టం చేస్తోంది. ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేసే అక్రమ బియ్యం దందాపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

రంగారెడ్డి జిల్లా పరిధిలో చర్యలు ఎప్పుడు.?
రంగారెడ్డి జిల్లా కలెక్టర్ పరిధిలో రేషన్ బియ్యం అక్రమ రవాణా జోరుగా సాగుతుందని ముఖ్యంగా (మంగళపల్లి) బొంగులూరు గేట్, తుర్కయంజాల్, బాలాపూర్, హయత్ నగర్, పెద్ద అంబర్పేట్, తుర్కయంజాల్ కట్టకింద, చంపాపేట్, సైదాబాద్, పెద్ద గోల్కొండ అమంగల్ షామీర్పేట్ రామవరం తదితర ప్రాంతాలలో కొన్ని సంవత్సరాల నుండి పెద్ద షెడ్లను అద్దెకు తీసుకొని గోదాములు నడిపిస్తున్నారని గతంలో వీళ్ళపై సివిల్ సప్లై అధికారులు దారులు చేసి పట్టుకుని కేసులు నమోదు చేశారు. అయిన ఇప్పటికీ ఈ దండ సాగిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలల బియ్యం ఒకేసారి ఇవ్వడంతో గత నెల రోజుల నుండి ఈ ప్రాంతాలలో జోరుగా రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుందని వీళ్ళపై కఠిన చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారులకు చెప్పిన ఫలితం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి దీనిపై అధికారులు ఎలా స్పందిస్తారు వచ్చి చూడాలి.

## మృతుడి కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ అండగా బియ్యం పంపిణీ

**రాజాపేట ఆగస్టు 29**

రాజాపేట మండలం సోమారం గ్రామానికి చెందిన జంగా కార్తీక్ ఇటీవల మృతి చెందగా శనివారం కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని అందజేసారు..లిఈ సందర్భంగా బీర్ల ఫౌండేషన్ ఎల్లప్పుడూ పేద, నిరుపేదలకు ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొలుసుల అనూష యాకుబ్, గ్రామశాఖ అధ్యక్షులు బొమ్మకంటి జంపయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ జంగ లక్ష్మీ యాదగిరి, వార్డు సభ్యులు బొమ్మకంటి సిద్ధిరాజు, జంగా యాదగిరి,చిన్నం సంపత్ కుమార్, గిరిరాజు ఆంజనేయులు, గొర్ల రాజు, పిల్లుట్ల వెంకటేష్, జంగా భానుచందర్, జంగా బాలయ్య, జంగా యాదగిరి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రెడ్డిపల్లి కాలనీలో చేగుంట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు




**చేగుంట, ఆగస్టు 29మెదక్ టుడే న్యూస్**
లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో రెడ్డిపల్లి కాలనీ ప్రాథమిక పాఠశాల వద్ద శనివారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మల్లారెడ్డి హాస్పిటల్, సూరారం సౌజన్యంతో నిర్వహించిన ఈ శిబిరంలో డాక్టర్ రుత్విక్ గౌడ్ ఎస్ పటేల్, డాక్టర్ కె పద్మజ వినోద్, మార్కెటింగ్ మేనేజర్ పవన్ వైద్య సేవలు అందించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాజనకు రామచంద్రం, డిస్ట్రిక్ట్ హెల్త్ క్యాంప్స్ చైర్మన్ స్వర్గం సిద్దిరాములు పర్యవేక్షణలో ఈ క్యాంపు జరిగింది. ఈ శిబిరంలో సుమారు 180 మంది గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆరోగ్య పరిరక్షణ, ముందస్తు వైద్య పరీక్షల ప్రాధాన్యతపై వైద్యులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాజనకు రామచంద్రం, కార్యదర్శి బుర్కా నాగరాజు, డిస్ట్రిక్ట్ సెక్రటరీలు ధ్యావ లింగమూర్తి, ఆకుల సుఖేందర్, హెల్త్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ స్వర్గం సిద్ధిరాములు, ఎన్విరాన్మెంట్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ ఒంటరి రామిరెడ్డి, దాసోజు వీరబ్రహ్మం, ఫాస్ట్ ప్రెసిడెంట్ శంభుని శ్రీనివాస్, ఆకుల సంజీవ్, వార్డు మెంబర్లు పాల్గొన్నారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని అధ్యక్షులు రాజనకు రామచంద్రం తెలిపారు.

# చేగుంట 14వ వార్డులో లో-వోల్టేజీ సమస్య

## - కొత్త ట్రాన్స్ఫార్మర్ కు స్థల పరిశీలన



**చేగుంట ఆగస్టు 29 మెదక్ టుడే న్యూస్**
చేగుంట పట్టణంలోని 14వ వార్డులో తీవ్ర లో-వోల్టేజీ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై వార్డు సభ్యులు ఆకుల సుఖేందర్ గత బుధవారం విద్యుత్ ఏఈ వెంకటప్ప రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. వినతికి స్పందించిన ఏఈ వెంకటప్ప రెడ్డి శుక్రవారం 14వ వార్డులో పర్యటించి నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. త్వరలోనే నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి వార్డు ప్రజల లో-వోల్టేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆకుల సుఖేందర్, కాంట్రాక్టర్ విశ్వేశ్వర్, ఆది సురేందర్, లైన్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# చేగుంటలో ఎస్జీఎఫ్ మండల స్థాయి క్రీడలు

## - సెప్టెంబర్ 1 నుండి 3 వరకు




**చేగుంట, ఆగస్టు 29 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలను సెప్టెంబర్ 1 నుండి 3 వరకు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి నీరజ, మండల పీడీ శారద తెలిపారు. స్థానిక టీజీఎంఎస్ పాఠశాలలో ఈ క్రీడలు జరగనున్నాయి. అండర్-17, అండర్-14 బాలబాలికలకు కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నారు. షెడ్యూల్ సెప్టెంబర్ 1న వాలీబాల్, 2న కబడ్డీ, 3న ఖో-ఖో పోటీలు నిర్వహిస్తారు. ఈ క్రీడలకు జెడ్పీహెచ్ఎస్ చేగుంట పీడీ శారద ఇన్చార్జిగా వ్యవహరిస్తారు. అండర్-17కు 1-1-2010 తర్వాత, అండర్-14కు 1-1-2013 తర్వాత జన్మించిన వారు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల బాధ్యులు, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

# రెడ్డిపల్లిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హరితహారం

## - 45 మొక్కలు నాటింపు



**చేగుంట, ఆగస్టు 29 మెదక్ టుడే న్యూస్**
లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో శనివారం రెడ్డిపల్లి కాలనీ ప్రాథమిక పాఠశాల ఆవరణలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఎన్విరాన్మెంట్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ ఒంటరి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో 45 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాజనకు రామచంద్రం, కార్యదర్శి బుర్కా నాగరాజు, డిస్ట్రిక్ట్ సెక్రటరీలు ధ్యావ లింగమూర్తి, ఆకుల సుఖేందర్, హెల్త్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ స్వర్గం సిద్ధిరాములు, దాసోజు వీరబ్రహ్మం, ఫాస్ట్ ప్రెసిడెంట్ శంభుని శ్రీనివాస్, ఆకుల సంజీవ్, ఉప సర్పంచ్ స్వామి, వార్డు మెంబర్ రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# 22ఏ పై ప్రజల్లో చైతన్యం తెస్తున్న కోటి హర్ష అభినందనీయుడు
# : మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

- అన్యాయపు 22ఏ నిబంధనపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కోటి హర్ష
- జీఎంఆర్ కన్వెన్షన్ వేదికగా హర్షను ప్రత్యేకంగా సత్కరించి అభినందించిన హరీష్ రావు, మహిపాల్ రెడ్డి
- ఆకట్టుకున్న పోరాట బ్యానర్లు, పాంప్లెట్లు.. పటాన్‌చెరులో వెల్లువెత్తిన గులాబీ శ్రేణులు?






రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివాదాస్పద 22ఏ నిబంధనపై ప్రజల్లో, రైతుల్లో విస్తృత స్థాయి అవగాహన కల్పిస్తూ పోరాట స్ఫూర్తిని రగిలిస్తున్న పటాన్‌చెరు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోటి హర్షను మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఘనంగా అభినందించారు. పటాన్‌చెరులోని జీఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన 22ఏ సమస్యపై నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం నిర్వహించగా, మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.."కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 22ఏ నిబంధనతో సాధారణ ప్రజలు, రైతులు తమ సొంత భూములను రిజిస్ట్రేషన్ చేసుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ అన్యాయమైన నిబంధన వల్ల జరిగే నష్టాన్ని, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను అర్థమయ్యే రీతిలో వినూత్న బ్యానర్లు, పాంప్లెట్ల రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లడం ఎంతో ప్రశంసనీయం. 'భూమి మా హక్కు - బతుకు మా హక్కు' అంటూ ప్రజల గొంతుకై నిలబడి, ఇంతటి భారీ స్థాయిలో జనాలకు అవగాహన కల్పిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోటి హర్ష నాయకత్వ పటిమ అభినందనీయం" అని కొనియాడారు. సమావేశ ప్రాంగణంలో కోటి హర్ష ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినూత్న ప్రచార బ్యానర్లు, సమాచార పాంప్లెట్లు సమావేశానికి వచ్చిన వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రజల్లో ఇంతటి చైతన్యం నింపుతున్నందుకు హర్షను నేతలు ప్రత్యేకంగా ప్రశంసించి, భవిష్యత్ ప్రజా పోరాటాలకు మరింత స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అన్యాయపు 22ఏ నిబంధనను పూర్తిగా ఎత్తివేసేంత వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజా క్షేత్రంలో పోరాడుతూనే ఉంటుందని తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ దేవానంద్ ముదిరాజ్ ఆధ్వర్యంలో 5వ వార్షికోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరైన పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలి: మాజీ ఎంపీపీ దేవానంద్ ముదిరాజ్



**అమీన్‌పూర్, ఆగస్టు 29:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**



సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ పరిధిలోని బీరంగూడ డివిజన్ పటేల్‌గూడలో కొలువైన శ్రీ దుర్గామాత అమ్మవారి ఆలయ ఐదవ వార్షికోత్సవ వేడుకలు అమీన్‌పూర్ మండల్ మాజీ ఎంపీపీ దేవానంద్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి మాజీ ఎంపీపీ దేవానంద్ ముదిరాజ్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయంలో శ్రీ దుర్గామాతకు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ తరపున ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ దేవానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ.. పటేల్‌గూడలో కొలువైన శ్రీ దుర్గామాత మహిమాన్వితమైన శక్తిస్వరూపిణి అని, కొలిచిన భక్తుల కొంగుబంగారమై కోరిన కోర్కెలు తీరుస్తోందని కొనియాడారు. ఆలయ నిర్మాణం జరిగి ఐదు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుందన్నా రు. తమ ఆహ్వానాన్ని మన్నించి వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దుర్గామాత దివ్య ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖశాంతులతో సుభిక్షంగా వర్ధిల్లాలని, గ్రామం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నదాన, తీర్థప్రసాద ఏర్పాట్లను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, ఈర్ల కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 22 ఏ నిబంధనపై బాధితుల గళం..
# బీరంగూడలో వెల్లువెత్తిన ప్రజా ఆగ్రహం


- మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో 500 బైకులతో జీఎంఆర్ కన్వెన్షన్ వరకు భారీ ర్యాలీ
- బాధితులను ఏకం చేసి ఉద్యమ స్ఫూర్తి నింపిన నరసింహ గౌడ్‌ను ప్రశంసించిన మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- 22ఏ నిబంధనను ఎత్తివేసేంత వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదు: హరీష్ రావు







రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివాదాస్పద 22ఏ నిబంధనతో సామాన్య ప్రజలు, రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారని, బాధితుల పక్షాన నిలబడి బీఆర్ఎస్ పార్టీ రాజీలేని పోరాటం చేస్తుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. పటాన్‌చెరు పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో 22ఏ సమస్యపై నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం నిర్వహించగా, ఈ సమావేశానికి అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో బీరంగూడ డివిజన్ నుండి వందలాది మంది బాధితులతో కలిసి సుమారు 500 బైకులతో చేపట్టిన భారీ బైక్ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గులాబీ జెండాలతో, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బీరంగూడ నుండి జీఎంఆర్ కన్వెన్షన్ వరకు సాగిన ఈ ర్యాలీతో రహదారులు గులాబీమయమయ్యాయి. బాధితులకు అండగా నందారం నరసింహ గౌడ్.. నేతల అభినందనలు: జీఎంఆర్ కన్వెన్షన్ వేదికగా మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. "22ఏ నిబంధన తీవ్రతను, దానివల్ల ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నందారం నరసింహ గౌడ్ చూపిన చొరవ అభినందనీయం. బాధితులందరినీ ఏకం చేసి, ఇంతటి భారీ ఎత్తున 500 బైకులతో శాంతియుతంగా ర్యాలీ నిర్వహించి ప్రజా చైతన్యం కల్పించడం గొప్ప విషయం" అని ప్రత్యేకంగా కొనియాడారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. "భూమి మా హక్కు - బతుకు మా హక్కు" అని, ప్రజలు కష్టపడి సంపాదించుకున్న భూములకు 22ఏ పేరుతో రిజిస్ట్రేషన్లు ఆపడం కాంగ్రెస్ ప్రభుత్వ తుగ్లక్ చర్య అని మండిపడ్డారు. పేద, మధ్యతరగతి ప్రజల కష్టార్జితాన్ని లాక్కునే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోబోమని, ప్రభుత్వం మెడలు వంచైనా 22ఏ ను ఎత్తివేయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎన్ జి యువసేన సభ్యులు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మండల, మున్సిపాలిటీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, 22ఏ బాధితులు మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా పటేల్‌గూడ భూలక్ష్మీ అమ్మవారి వార్షికోత్సవం.. వేలాదిగా తరలివచ్చిన భక్తులు






**అమీన్‌పూర్, ఆగస్టు 29:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ డివిజన్ పటేల్‌గూడ గ్రామంలో వెలసిన శ్రీ భూలక్ష్మీ అమ్మవారి దేవస్థాన 5వ వార్షికోత్సవ వేడుకలు వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ అత్యంత వైభవంగా జరిగాయి. పంతులు యాదమ్మ సదానందం ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వార్షికోత్సవ మహోత్సవానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఉదయం నుంచే ఆలయంలో వేద పండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, శాస్త్రోక్తంగా హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని విశేషంగా అలంకరించి, ధూపదీప నైవేద్యాలు సమర్పించి మహా హారతి ఇచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలు, వేదమంత్రాలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భారీ అన్నదానం: ఈ సందర్భంగా పంతులు మాధవి వివేకానంద్ ముదిరాజ్ (అడ్వకేట్) దంపతుల ఆధ్వర్యంలో సుమారు 1000 నుంచి 2000 మంది భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంతులు మాధవి వివేకానంద్ మాట్లాడుతూ.. అమ్మవారి కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని, తమ కుటుంబంతో పాటు గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో సుభిక్షంగా వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**- ముఖ్యఅతిథిగా హాజరైన అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి**

**- అమ్మవారి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలి: తుమ్మల**




**జిన్నారం, ఆగస్టు 29:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని జిన్నారం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలు, వేద మంత్రోచ్ఛారణల నడుమ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల ఉపేందర్ రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు కలిసి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. గ్రామ దేవత పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామీణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలైన గ్రామ దేవతల పూజలు సమాజంలో ఐక్యతను, ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషా లతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించిన గ్రామ కమిటీ సభ్యులను, నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# పటేల్‌గూడలో ఘనంగా దుర్గామాత, భూలక్ష్మి అమ్మవార్ల వార్షికోత్సవం

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్**

**- అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలి: నరసింహ గౌడ్**





**అమీన్‌పూర్, ఆగస్టు 29:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ పరిధిలోని బీరంగూడ డివిజన్ పటేల్‌గూడలో కొలువైన శ్రీ దుర్గామాత, శ్రీ భూలక్ష్మి అమ్మవార్ల ఆలయాల ఐదవ వార్షికోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి అమీన్‌పూర్ పురపాలక సంఘం మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పూర్ణకుంభంతో సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. పటేల్‌గూడ దుర్గామాత, భూలక్ష్మి అమ్మవార్లు మహిమాన్వితమైన శక్తిస్వరూపిణులని, భక్తుల కొంగుబంగారమై కోరిన కోర్కెలు తీరుస్తున్నారని కొనియాడారు. ఆలయ నిర్మాణం జరిగి ఐదు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామ ప్రజలకు, భక్తులకు, ఆలయ కమిటీ సభ్యులకు ఆయన ప్రత్యేక అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. అమ్మవారి దివ్య ఆశీస్సులతో అమీన్‌పూర్ పరిధిలోని ప్రజలే కాకుండా, యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సకల ఐశ్వర్యాలతో సుభిక్షంగా వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు అన్నదాన, తీర్థప్రసాద ఏర్పాట్లను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# గోబర్ గ్యాస్ గుంతలో పడి బాలుడు మృతి:

**డి ఈ సి కంపెనీలో జరిగిన సంఘటన..**



**చిట్యాల, ఆగస్టు 29**

తన సోదరునుకి రాఖీ కడదామని వచ్చిన సోదరికి చివరికి కన్నీళ్లే మిగిలాయి. రాఖీ కడదామని సోదరుని వద్దకు వచ్చిన సోదరి కుమారుడు ప్రమాదవశాత్తు గుంతలో పడి మృతి చెందడంతో ఆ తల్లి రోదన వర్ణనాతీతంగా మారింది. ఈ ఘటన చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామ పరిధిలో గల డీఈసీ కంపెనీలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్లోని కదిరి ప్రాంతానికి చెందిన రాజేష్ కుమార్ గత కొంతకాలంగా డిఈసి కంపెనీలో పనిచేస్తున్నాడు. రాఖీ పండుగ కావడంతో తన సోదరి, భర్త అజయ్ పండిట్, కుమారుడు ఆర్యన్ కుమార్ (2) తో కలిసి అన్న రాజేష్ కుమార్ కు రాఖి కడదామని వచ్చింది. ఉదయం 9 గంటలకు ఆర్యన్ కుమార్ ఇంటిలో నుండి కంపెనీ పరిసర ప్రాంతాల్లోకి వెళ్లడంతో అతనిని ఎవరు గమనించలేదు. కాసేపు అయ్యాక చూస్తే బాలుడు కనిపించలేదు. చుట్టుపక్కల ప్రాంతంలో ఎంత వెతికినా కనిపించకపోవడంతో తల్లిదండ్రులు కంగారుపడ్డారు. మధ్యాహ్నం 12:30 తర్వాత పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గోబర్ గ్యాస్ గుంతలో చూడగా బాబు శవమై తేలి ఉండడంతో అందులో నుంచి బయటకు తీశారు. అప్పటికే కుమారుడు మృతి చెంది ఉండడంతో తల్లిదండ్రుల రోదన వర్ణనాతితశీగా మారింది . కంపెనీలోకి చిన్న పిల్లల్ని ఎలా అనుమతించారనే దానిపై సర్వత్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతుని కుమారుడు అజయ్ పండిట్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు..

# చేగుంటలో భక్తిశ్రద్ధలతో లలితా సహస్రనామ పారాయణం: ప్రత్యేక పూజలు చేసిన మహిళలు



**చేగుంట, ఆగస్టు 29 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండల కేంద్రంలోని ప్రసిద్ధ సంతాన నాగదేవత దేవాలయంలో శ్రావణ శనివారాన్ని పురస్కరించుకుని మహిళలు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మ్యాకల వరలక్ష్మి జయరాములు సమక్షంలో సుమారు 30 మందికి పైగా ముత్తైదువులు ఆలయంలో సామూహికంగా శ్రీ లలితా సహస్రనామ పారాయణం, లింగాష్టకం, లలితా చాలీసాలను అత్యంత భక్తిశ్రద్ధలతో పఠించారు. పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రతి ఇంటా శుభాలు కలగాలని కోరుకుంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు చేశారు. అనంతరం ఆలయ ధర్మకర్త మ్యాకల వరలక్ష్మి జయరాములు మాట్లాడుతూ సంతాన నాగదేవత ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు చేసి మొక్కులు తీర్చుకుంటే సంతానలేమితో బాధపడే వారికి సంతాన ప్రాప్తి కలుగుతుందని, వివాహం కాని యువతీయువకులకు శీఘ్ర వివాహ యోగం సిద్ధిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో రైతు మృతి

**చేగుంట, ఆగస్టు 29 మెదక్ టుడే న్యూస్**



పోతాన్ శెట్టిపల్లి గ్రామానికి చెందిన చేపూరి దాసు (46) తండ్రి పోచయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వ్యవసాయం చేస్తున్న దాసు ఈనెల 22న పని నిమిత్తం బైకుపై తూప్రాన్ వెళ్లి తిరిగి వస్తుండగా మాసాయిపేట గ్రామ శివారులోని బంగారమ్మ గుడి సమీపంలో బైకు అదుపుతప్పి రోడ్డుపై పడిపోయాడు. తలకు తీవ్ర గాయం కావడంతో చేగుంటలోని ఆర్వీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. మృతుని తమ్ముడు చేపూరి వెంకటి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**




**మెదక్,ఆగస్టు,29,మెదక్ టుడే న్యూస్:**

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డిఅన్నారు. శనివారం, హైదరాబాద్ నుంచి ఉన్నతా ధికారులతో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో నోటీసుల జారీ, పరిష్కార చర్యలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ ప్రతిమా సింగ్ ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ,ఓటర్ల సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలని, ఫిర్యాదులు, అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులో విచారణ చేపట్టాలని, సంబంధిత రికార్డుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందజేయాలని, నోటీసులు అందజేసిన రోజు నుంచి 7 రోజుల గడువు పూర్తయిన అనంతరం విచారణ నిర్వహించాలని సూచించారు. అనామలీస్/నో మ్యాపింగ్ జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందుబాటు లో ఉంచాలని, సంబంధిత వ్యక్తులు క్లెయిమ్స్, అభ్యంతరాల సందర్భంగా సమర్పించాల్సిన పత్రాలు, ఆధారాలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ వివరిస్తూ.జిల్లాలో అనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించి నోటీసులు జారీ చేసి యాప్ లో వివరాలు నవీకరించడం జరిగిందని తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రక్రియ నిర్వహించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని సీఈఓకు, కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మెదక్ ఆర్డీవో రమదేవి, ఎలక్షన్ సూపరిండెంట్ గఫార్, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు..

మెదక్ టుడే దిన పత్రిక
ఆదివారం, 30 ఆగస్టు 2026

# క్రమశిక్షణ, సమయపాలనతో విధులు నిర్వహించాలి

**- పోలీసు పరేడ్‌ను పరిశీలించిన డీఎస్పీ ప్రసన్న కుమార్**





**మెదక్,ఆగస్టు,29,మెదక్ టుడే న్యూస్:** విధి నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన, అప్రమత్తతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ సూచించారు. జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన వారాంతపు పోలీసు పరేడ్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పరేడ్‌లో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బంది నుంచి డీఎస్పీ సెల్యూట్ స్వీకరించారు.అనంతరం డీఎస్పీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ పోలీసు శాఖలో క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు.ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తమ విధులను బాధ్యతాయుతంగా, అంకితభావంతో నిర్వర్తించాలని సూచించారు.విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. నేరాల నియంత్రణ, నేరస్తులపై చర్యలు తీసుకో వడంలో మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు.ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని తెలిపారు. పోలీసు శాఖ ప్రతిష్ఠను పెంచేలా వృత్తిపరమైన నిబద్ధత, నిజాయితీతో విధులు నిర్వహించాలని సూచిం చారు.విధి నిర్వహణలో ఎదురయ్యే ప్రతి పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు.పోలీసు పరేడ్‌లు క్రమశిక్షణతో పాటు సిబ్బందిలో ఐక్యత, బాధ్యతాభావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని డీఎస్పీ ప్రసన్న కుమార్ తెలిపారు.ఈ పరేడ్ కార్యక్రమంలో ఆర్ఐ శైలేందర్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# 22ఏ నిబంధనపై భగ్గుమన్న అమీన్‌పూర్: జీఎంఆర్ కన్వెన్షన్‌కు పోటెత్తిన బాధితులు

**సమస్య పరిష్కారమయ్యే వరకు రాజీలేని పోరాటం: మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

**అమీన్‌పూర్, ఆగస్టు 29:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 22ఏ నిబంధనతో సాధారణ ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బాధితుల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ రాజీలేని పోరాటం చేస్తుందని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు.పటాన్‌చెరు పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అధ్యక్షతన 22ఏ సమస్యపై నియోజకవర్గ స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.బాధితులతో కలిసి తరలివచ్చిన తుమ్మల పాండురంగారెడ్డి:అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో బాధిత కాలనీల ప్రజలు భారీ ర్యాలీగా జీఎంఆర్ కన్వెన్షన్‌కు చేరుకున్నారు. బాధితుల గళాన్ని బలంగా వినిపిస్తూ సాగిన ఈ ర్యాలీ అందరి దృష్టిని ఆకర్షించింది. బాధితులను సమన్వయం చేసి ఇంతటి భారీ సంఖ్యలో సభకు తరలించిన పాండురంగారెడ్డిని నేతలు అభినందించారు.హరీష్ రావు ఆగ్రహం: పటాన్‌చెరు నియోజకవర్గంలో సుమారు 50 వేల ఎకరాల భూములు 22ఏ నిషేధిత జాబితాలో ఉండటంతో యాజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హరీష్ రావు పేర్కొన్నారు. భూములను అమ్ముకోలేక, బ్యాంకు రుణాలు రాక, రైతుబంధు వంటి ప్రభుత్వ పథకాలు అందక ప్రజలు ఆర్థికంగా కుంగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 22ఏ నిబంధనను ఎత్తివేసేంత వరకు ప్రజల పక్షాన పోరాడుతామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానంద్ , అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్




రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, అమీన్పూర్ బీఆర్ఎస్ ఉపేందర్ రెడ్డి, కృష్ణ, కొల్లూరు గోపాల్, బిజిలి రాజు, తలారి రాములు, యూనిస్, కొల్లూరు యాదగిరి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంఘాల ప్రతినిధులు, బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గోదాముల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్,ఆగస్టు,27,మెదక్ టుడే న్యూస్:**
మెదక్ జిల్లాలో 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్య నిల్వ సామర్థ్యం లక్ష్యం- పిఎసిఎస్ లలో గోదాముల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.మెదక్ జిల్లా కలెక్టరేట్లో శనివారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సహకార అభివృద్ధి కమిటీ (డి సి డి సి) సమావేశంను కన్వీనర్ / మెదక్ జిల్లా సహకార అధికారి. పద్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ,సహకార శాఖ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రపంచంలోనే అతిపెద్ద ధాన్య నిల్వల పథకం ద్వారా కింద మన జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ( పిఎసిఎస్) ల స్థాయిలో ధాన్య నిల్వ గోదాముల నిర్మాణం, భూ కేటాయింపు చేపట్టాలన్నారు.మెదక్ జిల్లాకు నిర్దేశించిన 30,000 మెట్రిక్ టన్నుల ధాన్య నిల్వ సామర్థ్య లక్ష్యాన్ని సాధించే దిశగా జిల్లాలోని అనువైన పిఎసిఎస్ లను గుర్తించి గోదాముల నిర్మాణం చేపట్టాలని సమావేశంలో చర్చించారు.ఈ పథకం కింద పిఎసిఎస్ స్థాయిలో గోదాముల ఏర్పాటుతో రైతులకు స్థానికంగానే ధాన్యాన్ని నిల్వ చేసుకునే అవకాశం కల్పించడంతో పాటు, పంటను వెంటనే తక్కువ ధరకు విక్రయించాల్సిన పరిస్థితిని తగ్గించడం, ధాన్య నిల్వ సామర్థ్యాన్ని పెంచడం ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు. సమావేశంలో యెల్దుర్తి పిఎసిఎస్ రంగంపేట పిఎసిఎస్ లలో గోదాముల నిర్మాణం చేపట్టే ప్రతిపాదనలను పరిశీలించారు. అలాగే ఎఫ్ ఎస్ సి ఎస్ కోతపల్లి, పిఎసిఎస్ కల్వకుంట , పిఎసిఎస్ చీకోడు లకు గోదాముల నిర్మాణం కోసం భూ కేటాయింపు అంశంపై కూడా చర్చించారు. సంబంధిత శాఖల సమన్వయంతో భూమి కేటాయింపు ప్రక్రియను ముందుకు తీసుకెళ్లే అంశాన్ని పరిశీలించారు.ధాన్య నిల్వ గోదాముల నిర్మాణానికి సంబంధించి ఎఫ్సీఐ(ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) తో పాటు సంబంధిత సంస్థల అవసరాలు, ధాన్య నిల్వకు ఉన్న డిమాండ్, నిల్వ సామర్థ్యం మరియు భౌగోళిక అనుకూలతలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు .ఎఫ్సీఐ అధికారుల పరిశీలన అనంతరం గుర్తించిన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుని, జిల్లాలో అవసరమైన ప్రాంతాల్లో గోదాముల నిర్మాణాన్ని వేగవంతం చేయడం ద్వారా నిర్దేశిత నిల్వ సామర్థ్య లక్ష్యాన్ని సాధించాలని పేర్కొన్నారు.ముఖ్యంగా జిల్లాలో పిఎసిఎస్ లను బలోపేతం చేయడంతో పాటు, ధాన్య నిల్వ, సేకరణ, మార్కెటింగ్ వంటి కార్యకలాపాలకు అవసరమైన మౌలిక సదుపాయాలను పీఏసీఎస్ స్థాయిలో అభివృద్ధి చేయడం ద్వారా రైతులకు మరింత ప్రయోజనం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అంబదాస్ రాజేశ్వర్ జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ . అడిషనల్ డిఆర్డిఓ సరస్వతి, సీఈఓ జెడ్పీ ఎల్లయ్య,సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సర్పంచ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ గారిని సన్మానించిన నాయకులు



**తుర్కపల్లి ఆగస్టు 29 న్యూస్**
తుర్కపల్లి మండల కేంద్రంలో గిరిజన సర్పంచ్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడుగా నియమితులైన భూక్య సంతోష్ నాయక్ గారినీ సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన... తాజా మాజీగ్గా వైస్ చైర్మన్ భీకు నాయక్ గారు మరియు సర్పంచ్ సున్నాల రఘు ,జుఖుఎం డైరెక్టర్ హనుమంతు నాయక్,మాజీ సర్పంచ్ సురేష్ నాయక్, ఉపసర్పంచ్ వెంకటేష్ నాయక్, వఞ ఉప్ప సర్పంచ్ పాండు నాయకులు, భూక్య రాజు వార్డ్ మెంబెర్స్, యువజన నాయకులు బాలు యాదవ్, రాజు యాదవ్, విజయ్,ఉపేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు, వారు మట్లాడుతూ ఉద్యమాల నుంచి వచ్చి ఈరోజు ఇంత చిన్న వయసులో ప్రజల యొక్క ఆశీస్సులతో సర్పంచ్ గా గెలిచి ఇంతటి స్థాయికీ చేరుకున్న తమ్ముడు సంతోష్ నాయక్ భవిష్యత్తులో మున్ముందు మరిన్ని పదవులు పొందాలని ఉన్న స్థాయి చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సంతోష్ నాయక్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు

# త్రిబుల్ ఆర్ భూసేకరణలో మెదక్ జిల్లా రెవిన్యూ నేషనల్ హైవే, సమన్వయం బేస్ ఆర్ అండ్ ప్రత్యేక కార్యదర్శి గంగాధర్

**- భూసేకరణ పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షల ద్వారా పటిష్ట చర్యలు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**
**- రెవెన్యూ, నేషనల్ హైవే అధికారులతో త్రిబుల్ ఆర్ భూ సేకరణ పై కలెక్టరేట్లో సమీక్ష**

**మెదక్,ఆగస్టు,29,మెదక్ టుడే న్యూస్:**
త్రిబుల్ ఆర్ భూ సేకరణ ప్రక్రియలో మెదక్ జిల్లా అధికారుల సమన్వయం మరువలేనిదని ఆర్ అండ్ ప్రత్యేక కార్యదర్శి గంగాధర్ ఐఏఎస్ పేర్కొన్నారు.శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, నేషనల్ హైవే, రెవిన్యూ అధికారులతో సమీక్షించారు.ముందుగా భూసేకరణ పురోగతిపై నర్సాపూర్ తూప్రాన్ ఆర్డీవోలను అడిగి తెలుసుకున్నారు.ఆర్ అండ్ బి ప్రత్యేక కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ తెలంగాణ లో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీజనల్ రింగ్ రోడ్ (త్రిబుల్ ఆర్) ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియపై




ప్రభుత్వం ఆదేశాల మేరకు భూ సేకరణ పై జిల్లాల వారీగా రివ్యూ నిర్వహించి మెదక్ జిల్లాకు రావడం జరిగిందని. మిగతా జిల్లాలతో పోలిస్తే మెదక్ జిల్లా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో భూ సేకరణలో ఉత్తమ ప్రతిభలో ఉందన్నారు. అవార్డు పాసైన భూములను భూమి రాసి పోర్టల్ లో నమోదు చేయడం, రైతులకు. పేమెంట్ అందేలాచర్యలు తీసుకోవడం విషయాలపై చర్చించడం జరిగిందని తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ, భూసేకరణలో మెదక్ జిల్లాలో పూర్తి పారదర్శకత జరిగేలా చర్యలు చేపడుతున్నామన్నారు.. అవార్డు పాసైన వాటికి వెంటనే డబ్బులు మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని భూసేకరణ ప్రక్రియను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పూర్తి చేయడం ద్వారా రింగ్ రోడ్ నిర్మాణ పనులు త్వరగా పూర్తవుతాయని , తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్ ,భూ సేకరణ కన్సల్టెంట్ సుందర్ అద్నాన్ , నేషనల్ హైవే పిడి మాధవి, నేషనల్ అవే మేనేజర్ రాహుల్, నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ, తూప్రాన్ ఆర్డీవో బావయ్య, కలెక్టరేట్ సూపరిండెంట్ గఫర్ ,మండల తాసిల్దారులు పాల్గొన్నారు

# క్రీడల అధికారి కార్యాలయంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా

**- జిల్లా క్రీడల అధికారి వై. దామోదర్ రెడ్డికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపిన మహిళా అధికారులు**

**కలెక్టరేట్ ఆగస్టు 29**
జిల్లా క్రీడల అధికారి కార్యాలయంలో రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా అధికారులు, సిబ్బంది జిల్లా క్రీడల అధికారి వై. దామోదర్ రెడ్డితో పాటు శాఖ అధికారులకు రాఖీలు కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.రాఖీ పౌర్ణమి అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని, పరస్పర గౌరవం, ప్రేమాభిమానాలను పెంపొం దించే పండుగగా భావిస్తారని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. అనంతరం అందరు శు భాకాంక్షలు తెలుపుకొని మిఠాయిలు పంచుకు న్నారు.ఈ కార్యక్రమంలో క్రీడా శాఖకు చెందిన అధికారులు, ఉద్యోగులు, మహిళా సిబ్బంది పాల్గొని పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. రాఖీ పౌర్ణమి వేడుకలు కార్యాల యంలో ఆత్మీయ వాతావరణాన్ని నెలకొల్పాయి.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలకు యుడిఐడి తప్పనిసరి

**సూపరింటెంట్ డాక్టర్ సునీత, డాక్టర్ శివదయాత్**

**మెదక్,ఆగస్టు,29,మెదక్ టుడే న్యూస్:**
దివ్యాంగుల సాధికార తే లక్ష్యంగా యూడీ.ఐ.డీ (యు డి ఐ డి) శిబిరం నిర్వహించడం జరిగిందని సూపరింటెంట్ డాక్టర్ సునీత,డాక్టర్ శివదయాల్ పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో శనివారం దివ్యాంగుల యూడీ.ఐ.డీ ( యు డి ఐ డి) శిబిరం
నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ ఇండెంట్ డాక్టర్ సునీత మాట్లాడుతూ..మెదక్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో యు డి ఐ డిశిబిరంమెదక్, ఆగస్టు 29, 2026: మెదక్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో దివ్యాంగుల కోసం యూనిక్ డిజెబిలిటీ ఐడీ (యూ డి ఐ డి) కార్డుల జారీ ప్రక్రియలో భాగంగా శనివారం యు డి ఐ డి శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో మొత్తం 175 స్లాట్లు కేటాయించగా, 147 మంది దివ్యాంగులు హాజరయ్యారు. 28 మంది గైర్హాజరయ్యారు.విభాగాల వారీగా హాజరు వివరాలు:లోకోమోటర్ డిజెబిలిటీ: 66 మందిజనరల్ మెడిసిన్: 26 మందికంటి వైద్య విభాగం (ఆప్తాల్మాలజీ): 18 మంది
ఈఎన్‌టీ విభాగం: 20 మంది
సైకియాట్రీ: 12 మంది



పీడియాట్రిక్స్: 05 మంది
శిబిరంలో వివిధ వైద్య విభాగాలకు చెందిన వైద్యులు దివ్యాంగులను పరీక్షించి, వారి వైకల్య శాతాన్ని నిర్ధారించే ప్రక్రియను నిర్వహించారు. అర్హులైన వారికి యు డి ఐ డి కార్డుల జారీకి అవసరమైన ప్రక్రియను పూర్తి చేశారు.
ఈ కార్యక్రమం ద్వారా దివ్యాంగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సౌకర్యాలు సులభంగా అందేలా యు డి ఐ డి కార్డు ప్రాముఖ్యత ఉందన్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..